

ఉత్సాహంగా ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం మరలావ గ్రామ యువత ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గోలి కృష్ణ బాబు(గోనేడ), ప్రథమ బహుమతి, బుదిరెడ్ల చంద్రావు (వాసు) (మరలా వ)ద్వితీయ బహుమతి,పి చంటి బాబు (మరలావ) తృతీయ బహుమతులు సాధించారు. బహుమతి ప్రధానోత్సవ సభలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.



ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

1 నుంచి రేషన్ వాహనాల నిలుపుదల

సమస్యల పరిష్కారానికి ఎండియుల డిమాండ్

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకూ వచ్చే నెల 1 నుంచి రేషన్ వాహనాలను నిలిపివేస్తామని ఎండియు ఆపరేటర్లు అన్నారు. మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ అధ్యక్షులు కుంపట్ల చిన్న గురువారం 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ తదితరాల కింద తమ జీతం నుంచి డబ్బులు కట్ చేసుకుంటున్నారని కొత్తపేట మండల చెందిన ఎండియూ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రూ.11 వేలను వెహికల్ ఇన్సూరెన్స్ కింద తమ జీవితంలో తీసుకున్నారన్నారు. ప్రస్తుత ఏడాదికి సంబంధించి రూ.18 వేల పైన ఇన్సూరెన్స్ కట్ చేశారని తమ జీతం జీరో అయిపోయిందని వాపోయారు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రభుత్వమే ఇస్తుందని చెప్పారని తెలిపారు. అయితే ఇప్పుడు తమ జీతంలో నుంచి ఇన్సూరెన్స్ తీసుకుంటే తమకు ఏమీ మిగలడం లేదన్నారు. గతంతో పోలిస్తే ధరలు విపరీతంగా పెరిగిపోయిన నేటి పరిస్థితుల్లో అన్ని పోను తమకు వచ్చే జీతం కుటుంబ పోషణకు సరిపోవటం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.21 వేల రూపాయల్లో వాహనం ఇఎంఐ, హెల్పర్ వేతనం, డీజిల్ ఖర్చు అన్ని తీసేయగా తమకు రూ.10 వేలు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతంతో ఓవైపు అవస్థలు పడుతుంటే మరోవైపు వెహికల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం మరింత భారాన్ని తమపై మోపిందని వాపోయారు. ఈ విషయాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే ఏప్రిల్ ఒకటి నుంచి రేషన్ వాహనాలను నిలిపివేస్తామని హెచ్చరించారు.



రేషన్ పంపిణీ వాహనాలు

చాలీచాలని జీతాలతో ఎలా బతకాలి



ఎండియు ఆపరేటర్లు చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ సమయంలో ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపింది. అయిన ప్పటికీ మా జీతాల్లో నుంచి ఇన్సూరెన్స్ తీసుకుంటే మేము ఎలా బతకాలి. మాకు న్యాయం జరగాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వం తక్షణం మా సమస్యలు పరిష్కరించాలి. - ఎం.రాంబాబు, యూనియన్ సెక్రటరీ, వానపల్లి

ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటి



మేము విధులు నిర్వహించే సమయంలో బ్యాంకు లోను ఇచ్చి వాటి నుంచి ఇఎంఐ మాత్రమే జీతం లో కట్ అవుతుందని తెలిపారు ఇప్పుడు గత సంవత్సరంలో రూ.11వేలు, ఈ సంవత్సరం ఇ ఎం ఐతో మొత్తం జీతమే జీరో అయింది. ఇలా అయితే కుటుంబాన్ని పోషించుకుంటాం. ప్రభుత్వం తక్షణమే మా సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నాము

-నామాడి రాహుల్, ఎండియు ఆపరేటర్, కండ్రిగ

విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారం ఉపసంహరించుకోవాలి

సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతినెల విద్యుత్ సర్దుబాటు చార్జీలు విధించి భారాలు వేసే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పెంచలేదని ఒకవైపున నోటిఫికేషన్ జారీ చేస్తూ, మరోవైపు సర్దుబాటు చార్జీల పేరుతో దొడ్డిదారిన భారాలు వేయడం మోసపూరితమన్నారు. 2023 ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతినెల విద్యుత్ యూనిట్‌కు 40 పైసల చొప్పున అదనంగా సర్దుబాటు చార్జీలు (ట్రూఅప్) వసూలు చేయటాన్ని వ్యతిరేకించారు. ప్రతి నెల వసూలు చేయడమే కాకుండా మళ్లీ సంవత్సరాంతంలో అవసరమైతే అదనంగా సర్దుబాటు భారం మోపే ప్రమాదం కూడా ఉందన్నారు.గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రూ.1400 కోట్ల విద్యుత్ ఛార్జీలకు పెంచి భారం మోపిందన్నారు. 2014-19 మధ్య వినియో గించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు 36 నెలల పాటు యూనిట్‌కు 25 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారు. దీని వలన రూ.2900 కోట్ల భారం పడింది 2020- 21లో వినియోగించుకున్న విద్యుత్‌పై యూనిట్‌కు రూ.65 పైసల వరకు 2023 ఏప్రిల్ నుంచి అదనంగా వసూలుకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పేరుతో రూ.3083 కోట్ల భారం వినియోగదారులపై పడనున్నదన్నారు. మళ్లీ స్మార్ట్ మీటర్లు పెట్టి ఆ వ్యయాన్ని నెలవారీగా ప్రజలపై వేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పలురూపాల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపుతున్నదన్నారు. బడా కార్పొరేట్ కంపెనీల నుంచి విద్యుత్ అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారన్నారు. అదాని తదితర కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే రీతిలో బొగ్గు అధిక రేట్లకు కొనుగోలు చేసి సర్దుబాటు చార్జీల పేరుతో దండుకుంటున్నారని అన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మాట చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మాట తప్పి ఈ రీతిలో భారాలు మోపటం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే స్పందించి ప్రతినెలా విద్యుత్ సర్దుబాటు చార్జీలు విధించి భారాలు వేసే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ భారా లను ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యు లు జి.దుర్గ ప్రసాద్, పి.వసంత్ కుమార్, పి.రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

బిల్లులు అందక గృహ లబ్ధిదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-మండపేట

మండపేట నియోజకవర్గంలో అప్పులు చేసి ఇల్లులు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు.

గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎం బుక్ లో నమోదు చేసిన లెక్కలు ప్రకారం 2308 మందికి రూ.9,92,01,498 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి వుందన్నారు. ఎం బుక్ లో నమోదు చేయనది కలిపి రూ.25 కోట్ల మేర వుందన్నారు. విజయలక్ష్మి నగర్ లో వైసిపి నాయకులు బీటీ రోడ్డుకు తీర్మానం పెడితే టిడిపి కౌన్సిలర్, తామంతా సిసి రోడ్డు పెడితే బాగుంటుందని కౌన్సిల్ లో చెప్పడం జరిగిందన్నారు. కమిషనర్ సమాధానం చెప్పకపోవడంతో తాను డిఎంఎకు ఫిర్యాదు చేశామని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో తాను చేసిన అభివృద్ధి ఏంటో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గుండు వీర తాతరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూన్న ఎంఎల్ఎ వేగుళ్ల

నాయకుల గృహనిర్బంధం

ప్రజాశక్తి-యంత్రాంగం

ఇటీవల కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం నడిపల్లి రామును కిరాతకంగా హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు వెళుతున్న నాయకులను పోలీసులు గురువారం గృహనిర్బంధంచేశారు.

రాజోలు రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు జగడం సత్యనారాయణ ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. శృంగవృక్షంలో నడిపల్లి రామును కిరాతకంగా హత్య చేసిన నేపథ్యంలో ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సానుభూతి తెలపడానికి వెళ్తున్న జగడంను గురువారం బి.సావరం గ్రామంలో ఆయన గృహం వద్ద పోలీసులు నిర్బంధించారు. జగడం మాట్లాడుతూ నడిపల్లి రాము కుటుంబానికి అండగా నిలిచేందుకు దళిత సంఘాల నాయకు లతో కలసి తొండంగి గ్రామం వెళ్తున్న తనను హౌస్ అరెస్టు చేయడం దారుణమన్నారు. అరెస్టుల వల్ల ప్రభుత్వం సాధించింది ఏమి లేదన్నారు. గత మూడునెల్లలో ఆరుగురు దళితులు హత్య చేయబడ్డారని అన్నారు. వైసిపి పాలనలో దళితులకు రక్షణ లేదని అన్నారు. నడిపల్లి రాము కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రాయితీలు ప్రత్యేక జిఒ ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటిని ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి లోపు అమలు చేయక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని జగడం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. **మండపేట** కాకినాడ జిల్లాలోని తొండంగి మండలం శృంగవక్షం గ్రామంలో ఉగాదికి ముందు రోజు జరిగిన నూకాలమ్మ జాతరలో చోటు చేసుకున్న వివాదంలో జరిగిన నడిపల్లి రాము హత్యకు సంబం ధించి దళిత సంఘాలు శాంతియుత ర్యాలీకి గురువారం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ర్యాలీలో పాల్గొనకుండా దళిత సం ఘాల నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మండపేట మండలంలో జెడ్.మేడపాడుకు చెందిన ఎపి మాల మహానాడు మండపేట నియోజకవర్గ అధ్యక్షుడు వేమవరపు శ్యాం బాబును రూరల్ పోలీసులు గృహ నిర్బంధంచేసి నోటీసు అందజేశారు.



బి.సావరంలో గృహనిర్బంధంలో సత్యనారాయణ



జెడ్.మేడపాడులో దళిత సంఘం నేతకు నోటీసులు

నేడు 'అడా'పై చర్చా వేదిక

ప్రజాశక్తి-కొత్తపేట

అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ అదారిటీ (అడా)పై చర్చా వేదిక శుక్రవారం కోనసీమ కన్స్యూమర్స్ ఆర్గనైజషన్ ఫెడరేషన్ చైర్మన్ అరిగెల బలరాం మూర్తి అధ్యక్షతన నిర్వహిస్తారని కొత్తపేట గ్రామానికి చెందిన కోకో ఫెడ్ జనరల్ సెక్రటరీ ఎస్. ఆదిత్య కిరణ్ గురువారం ప్రకటనలో తెలిపారు. అమలాపురం పురం ప్రెస్ క్లబ్ భవన్ మధ్యాహ్నం 2.30గంటలకు జరుగు ను రాజకీయాలకుఅతీతంగా నిర్వహించే ఈ చర్చా వేదికలోవివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ప్రసంగిస్తారన్నారు. అందరికీ ఆహ్వానం పలుకుతున్నామని ఆదిత్య కిరణ్ తెలిపారు.

జొన్నాడలో టిడిపి సమావేశం

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు బండారు వెంకట సత్తిబాబు, ధర్నాల రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ యువత సమన్వ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి దుర్గాప్రసాద్ ల అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో టిడిపి బలోపేతానికి పలు అం శాలపై చర్చించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పెద్దలు, జొన్నాడ గ్రామ యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాపేశ్వరంలో గుంపులుగా సంచరిస్తున్న దృశ్యం

గ్రామాల్లో కుక్కల బెడద

- ప్రజలు బెంబేలు
- గుంపులుగా సంచారం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని పలు గ్రామీణల్లో గ్రామ సింహలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డు మీద నడవాలంటే భయపడిపోతున్నారు. ఇటీవల కాలంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ వాహనాదారులు, పాద చారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ద్విచక్రవాహనాల వెనుక పరిగెత్తి వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటిని తప్పించుకొనే నేపథ్యంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు వీధులలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయోనన్న ప్రజలు భయంతో వణికిపోతున్నారు. సుమారు 10 నుంచి 20 కుక్కలు గుంపులుగా తిరుగుతూ విద్యార్థులకు, బాట సారులపై దాడి చేస్తున్నాయి. గతంలో కుక్కల దాడిలో చిన్నారి ఒకరు ప్రాణాలు కోల్పోవడం, పలువురు వీటి దాడిలో గాయపడిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని కుక్కలు పిచ్చి పట్టి తిరుగుతున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించకుంటే వీటి దాటికి మరి కొంతమంది గాయల పాలు కాకా తప్పదని ప్రజలు అంటున్నారు. కనీసం కుక్కల సంతానోత్పత్తిని అరికట్టి, వాటి సంఖ్యను తగ్గించే చర్యలు చేపట్టాలని నాయకులను, అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మడుగునుతలపిస్తోన్న మడికి రహదారి

గోతులమయంగా రహదారులు

ప్రజాశక్తి - ఆలమూరు

అధ్వానంగా ఉన్న రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలమూరు మండలం మడికి నుంచి తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వీరవరం వెళ్లే ఈ ప్రధాన రహదారి గోతులమయంగా దీంతో పాటుగా మడికి రావిచెట్టు దగ్గర నుంచి చిలకలపాడు వెళ్లే రహదా రులు అధ్వానంగా తయారయ్యాయి. ఈ రహదారులు పొడవు మూడున్నర కిలోమీటర్లు. వాహనదారులు ఈ రహదారులపై ప్రయాణించాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రోడ్లు అభివృద్ధి చేయాలి

మడికి, వీరవరం రోడ్డు నిర్మాణం జరగాలి. కడియం వెళ్లటానికి అనువైన మార్గంగా ఉంది. ఇప్పుడు ఈ మార్గం ద్వారా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. వెంటనే అధికారులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేసి వేగవంతంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

-ఉండ్రాజపు చిన్నా, వైసిపి నేత, మడికి

భీమేశ్వరుని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి -రామచంద్రపురం

ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి వారి ఆలయాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి రామ సుబ్రహ్మణ్యన్ సతీసమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ, ఆలయ ఇఒ తారకేశ్వరరావు, ఆలయ సిబ్బంది, వేద పండితులు పాల్గొన్నారు.



స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-కొత్తపేట

నియోజకవర్గ పరిధిలోని ఉండే కొత్తపాలెం పాఠశాల ఉన్నత పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయులు, విద్యార్థులు రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు సైకిళ్ళ పంక్చర్లు పడి ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల అభివృద్ధి కోసం వేగవంతంగా పనులు చేయించి మెరుగైన వసతులు కల్పించారు. కొత్తపాలెం గ్రామంలో ఉండే పాఠశాలకు వచ్చి వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు కోసం రహదారి నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని పలువురు విన్నవించారు.



గోతులు పడిన రహదారి

నూకాంబికను దర్శించిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబికా అమ్మవారిని గురువారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం శ్రీ చైతన్య ఐపిఎల్ బ్రాంచ్ ప్రిన్సిపల్ పి.నాగ శరత్ అమ్మవారిని దర్శించారు. ఆయనకు ఆలయ ఇఒ వీర్రాజు చౌదరి స్వాగతం పలికారు. అలాగే ఆయన టెన్త్ విద్యార్థుల హాల్ టిక్కెట్లను అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజించారు.

కార్టూ'నిజం'



అంటే అదానీ, అంబానీలపై ఆధారపడేలా చేస్తారు కదా సార్..!!

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



అప్పనపల్లిరామాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నదృశ్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శ్రీరామనవమి వేడుకలు గురవారం ఘనంగా జరిగాయి. ఆలయాల వద్ద చలువ పందిళ్లు వేశారు. ఆలయాల్లో స్వామి వారి కల్యాణమహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా పలుచోట్ల జరిగిన అన్నసమారాధనల్లో యాత్రికులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

మామిడికుదురు శ్రీరామనవమి సందర్భంగా బాలబాలాజీ దేవస్థానం అప్పనపల్లిలో ఆరు రామాలయాలకు గురువారం స్వామి , అమ్మవార్లకు ఆలయ కార్య నిర్వహణాధికారి, చైర్మన్, ఆలయ అర్చక సిబ్బందిచే పట్టు వస్త్రాలు సమర్పించినట్లు ఆలయ ఎసి ఎంకేటి. నాగవర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వేద పండితులు జోశ్యుల సోమయాజులు, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆదురులో శ్రీరామనవమి సందర్భంగా విచ్చేసిన రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా దంపతులకు, జక్కంపూడి విజయలక్ష్మి లను పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు సత్కరించారు

రామాలయాలకు వెండి కిరీటాల సమర్పణ

ఆదుర్రులో రామాలయంకు జక్కంపూడి శ్రీనివాసరావు,(చిన్ని) జ్యోతి రాణి దంపతులు, రాహుల్ దత్తా శ్రావ్య దంపతులు వెండి కిరీటాలు, కవచాలు, అభయాస్తములు, సమర్పించి పూజ్యం వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో సీతారామ కల్యాణం జరిపించారు. శ్రీ శ్రీరామనవమి సందర్భంగా మామిడికుదురు, ఆదుర్రు, పెద్దపట్నంలంక గ్రామాల్లో రామాలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. **రామచంద్రపురం** శ్రీరామనవమి కల్యాణ ఉత్సవాలు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కె.గంగవరం మండలంలోని సత్యవాడ గ్రామంలో వేసిన పందిళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి కల్యాణ ఉత్సవాలకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. **మండపేట** ఏడిద సీతానగరం, జెడ్. మేడపాడు గ్రామలలో సర్పంచులు కంచర్ల చంద్రశేఖర్, వరదా చక్రవర్తి, వైసిపి నేత తోట పథ్వి, ఎంపిటిసి సభ్యులు అడ్డాల శ్రీదేవి రాజు, కేశవరం గ్రామంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వడపప్పు, పానకం పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆలయాలలో స్వామి వారి కల్యాణం నిర్వహించి అన్న సమాధాన చేశారు. కొత్తపేటలో శ్రీరాంనగర్, పాత , కొత్త రామాలయం, వాడపాలెం గ్రామం పాత రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని బండారు సత్యానందరావు, కమలారాణి దంపతులు నిర్వహించారు.



రాజానగరం ఎంఎల్ఎను సత్కరిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

వేర్వేరు చోట్ల చలివేంద్రాల ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండపేట కమిషనర్



అమలాపురంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-యంత్రాంగం

వేర్వేరు చోట్ల గురువారం చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. వివరాలు ఇవి..

మండపేట ఫ్రెండ్స్ఎన్‌ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్ అన్నారు. స్థానిక కలువ సెంటర్‌లో ఫ్రెండ్స్ఎన్‌ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. తొలి రోజు శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రజలకు పానకం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాల నుంచి ఫ్రెండ్స్ఎన్‌ఫ్రెండ్స్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థులకు అండగా ఉంటున్న ఈ సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బిక్కిన చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి సంకా శ్రీనివాస్ రంగా, కోశాధికారి పోతంశెట్టి సత్తిబాబు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** అమలాపురం పట్టణం స్థానిక గోల్డ్ మార్కెట్‌లో కామాక్షి ఏకాంబరీశ్వరి ఆలయం వద్ద విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాళాబత్తుల అప్పలాచార్యులు, కట్టోజు సన్నాయి దాసు, టి.లక్ష్మణరావు, తాళాబత్తుల వెంకటేశ్వరరావు, అనుపోజు భగవాన్, తాళాబత్తుల నాగు, వరద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కూళ్ల పంచాయతీ పరిధిలో గల తమ్మాయపాలెంలో సుమారు 40 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి మృత దేహాన్ని పోలీసులకు లభ్యమైంది. పరిసర ప్రాంతాల్లో వ్యక్తి అదశ్యమైన సంఘటన చోటు చేసుకుంటే సమాచారం ఇవ్వాలని పోలీసులకు గురువారం తెలిపారు దీనిపై కె.చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి-మండపేట

వివాహితను బెదిరించిన వ్యక్తిపై పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఏడిద కొత్తూరుకు చెందిన బొక్కా దుర్గా భవాని పట్టణంలోని పాటిమీద వున్న తన తల్లి ఇంటికి బుధవారం వచ్చింది. ఆరోజు మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె బంధువైన ముత్యాల స్వామి ఇంట్లోకి ప్రవేశించి ఆమెను అత్యాచారయత్నం చేశాడు. దుర్గాభవాని తల్లి రావడంతో కడుపుమీద తన్ని ఇంటి కిటికీ అద్దాలు పగులగొట్టి నీ అంతు చూస్తానని ముత్యాలస్వామి బెదిరించాడని భవాని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కట్నం వేధింపులపై సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మండలంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన మానుపూడి పార్వతి తన భర్త నూక రాజు అదనపు కట్నం తెమ్మని మానసికంగా, శారీ రకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆమె భర్త జి.మేడపాడుకు చెందిన మానుపూడి నూక రాజుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశువధను అడ్డుకున్న పోలీసులు ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పశువధను అడ్డుకుని పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాలు ఇవి.. రామచంద్రపురం కాంప్లెక్స్ వెనుక వున్న బోల ఆశయ్య పాక నందు ద్వారపూడి సంత నుండి కొని తెచ్చిన ఆవులను వదించి వాటి మాంసం ని రాజబాబు నగర్ లో గల మాంసం దుకాణాలకు అమ్ముతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో రామచంద్రాపురం ఎస్ఐ డి. సురేష్ బాబు సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నుండి ఆరు ఆవులను ఒక ఎద్దును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంధం ఏసు బాబు, బోల ఆశయ్యలను అదుపులోకి తీసుకొని వారి పై యానిమల్ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఆరు ఆవులను, ఒక ఎద్దును బొబ్బిలంక గోశాలకు తరలించారు. దీనిపై కేసును ఎస్ఐ డి సురేష్ బాబు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యాసంస్థల యాజమాన్యాన్ని విచారిస్తున్న అధికారులు

బాలిక మృతిపై విచారణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సామర్లకోట మండలం ఉండూరు కటిసి విద్యాసంస్థలో రెండవ తరగతి చదువుతున్న జార్ఖండ్ రాష్ట్రం హంత జిల్లా కుంతీ గ్రామానికి చెందిన సోనా కుమారి అనే పదకొండు సంవత్సరాల వయసుగల బాలిక అస్వస్థత గురై సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే బాలిక కేటీసీ విద్యాసంస్థల్లో గత ఏడాది చేరి అక్కడే హాస్టల్‌లో ఉంటున్నది. రెండు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించినప్పటికీ ఫలితం లేక మృతిచెందింది. అనంతరం ఆసుపత్రి నిబంధనల మేరకు బాలిక మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి, ఐసిడిఎస్, పోలీస్ అధికారులకు సమాచారం అందడంతో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ఉండూరు చేరుకుని కేటీసీ విద్యాసంస్థల యాజమాన్యంతో విచారణ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికో లీగల్ కేసులో భాగంగా అనుమానస్పదస్థితిలో మృతి చెందినట్లు అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. మతి చెందడానికి దారితీసిన పరిస్థితులపై కేటీసీ విద్యా సంస్థల యాజమాన్యం తోను, బాలిక తల్లిదండ్రులతోనూ అధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో జిల్లా విద్యాశాఖ అధికారిని అన్నపూర్ణ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కే ప్రవీణ, తిమ్మాపురం ఎస్ఐ నాగార్జున రాజు ఏఎస్ఐ సత్య నారాయణ రాజు, ఎంఇఒ వైవి శివరామకృష్ణ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తణుకు వాడ గ్రామంలో గురువారం తాటాకు ఇల్లు దగ్ధమైనట్టు గ్రామస్తులు, రెవెన్యూ అధికారులు తెలిపారు. దెయ్యాల సత్తిబాబు దెయ్యాల దుర్గా లక్ష్మి కుటుంబాలు నివసిస్తున్న తాటాకు ఇంటికి గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయి. దీంతో గ్రామస్తులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో ప్రమాద స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రూ.రెండు లక్షల వరకు ఉంటుందని రెవెన్యూ అధికారులు తెలిపారు. సంఘటన స్థలాన్ని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రెవెన్యూ అధికారి వేగీశ్వరరావు, సర్పంచ్ నరాల సుబ్బరాజు, స్థానిక నాయకులు పరిశీలించారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలోని మహిళ అదశ్యంపై గురువారం యానాం పోలీసులు కేసు నమోదు చేశారు. యానాం జిక్రియ నగర్‌లో నివాసం ఉంటున్న రాచకొండ ఆదిలక్ష్మి (45) అనే మహిళా ఈ నెల 25 తేదీన ఇంటి నుండి వెళ్లిపోయిందని ఆమె కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో రాచకొండ సూర్యవతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ అండ

- మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ
- ప్రజ్ఞ వికాస పరీక్షలు నిర్వహణ
- ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉపాధ్యాయ ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న యుటిఎఫ్ 'చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు' అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోన్న ఎస్ఎఫ్ఐలు సంయుక్తంగా విద్యార్థుల మెరుగైన చదువుల కోసం కూడా కషి చేస్తున్నాయి. ముఖ్యంగా పదో తరగతి పిల్లలకు అండగా నిలుస్తున్నాయి. వచ్చే నెల 3 నుంచి 18వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దింతో విద్యాశాఖ నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు, మెరుగైన ఫలితాలే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తోంది.

ప్రజ్ఞ వికాస పరీక్షకు విశేష స్పందన

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ల ఆధ్వర్యంలో ఈనెల 10, 11, 12 తేదీల్లో కాకినాడ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పిల్లలకు నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలో కాకినాడ, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవు, కరప తదితర 19 మండలాల పరిధిలో 200 హై స్కూళ్లలో నిర్వహించిన ఈ పరీక్షకు దాదాపు 8 వేల మంది హాజరయ్యారు. విద్యార్థుల్లో దాగివున్న మేధస్సును వెలికి తీయడం కోసం, పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ పరీక్షలు నిర్వహించారు.వారిని చదువుల్లో మరింతగా ప్రోత్సాహించేందుకు కాకినాడ నగరం పరిధిలో పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి, పరీక్షలు రాసే పద్ధతులపై అవగాహన కల్పించారు.



ప్రజ్ఞ వికాస పరీక్షల్లో విజేతలైన విద్యార్థులతో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

సంక్షేమ విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు

యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల పిల్లలకు సామర్లకోట, పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దమల్లాపురం, పాండవులపాలెంలలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో సుమారు 100 మందికి స్టడీ మెటీరియల్‌ను, మోడల్ టెస్ట్ పేపర్లను అందించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ఉచితంగా అందించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంఘాలు ముందుటాయని ఇటువంటి కార్యక్ర మాల ద్వారా నిరూపిస్తున్నారు. కేవలం పోరాటాల్లోనే కాకుండా పేద విద్యార్థులకు సహకార అందించడంలోనూ ముందుంటున్నాయి.



మంచి మార్కులు సాధించాలానే ఉద్దేశంతోనే

విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలానే ఉద్దేశ్యంతోనే వారికి తోర్పాటును అందిస్తున్నాం. చదువుల్లో మరింత ప్రోత్సాహం అందించడమే మా లక్ష్యం. విద్యార్థులు బాధ్యతగా, బాగా చదివి తల్లి దండ్రులకు పేరు తీసుకుని రావాలి.

టి.చక్రవర్తి, యూటీఫ్ జిల్లా కార్యదర్శి, కాకినాడ



చదువు కోసం పోరాటం చేయాలి

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించిన ప్రజ్ఞ వికాస పరీక్షలకు అనేకమంది ఉత్సాహంగా పాల్గొ న్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపా డుకోవడం అందరి బాధ్యత. అందుకే విద్యార్థులు చదువు కోసం పోరాటాలు సాగించాలి.

ఎం.గంగా సూరిబాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



పరీక్షలు చాలా ఉపయోగ పడ్డాయి

ఎస్ఎఫ్ఐ, యూటీఫ్ ఆధ్వర్యంలో నిర్వ హిం చిన ప్రజ్ఞ వికాస పరీక్షలు మాకు చాలా ఉపయోగపడ్డాయి. పరీక్షలు ధైర్యంగా రాసే విధంగా సిద్ధంగా ఉన్నాం. మంచి మార్కులు సాధించేందుకు కష్ట పడుతున్నాం.

గంజి రాజు, పదో తరగతి విద్యార్థి, మెక్లారిన్ హైస్కూల్, కాకినాడ



పల్లేటి బసవయ్య (ఫైల్)

గుండెపోటుతో రైతు కూలీ సంఘం నేత మృతి

ప్రజాశక్తి- రామచంద్ర పురం

అఖిల భారత రైతు- కూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు పల్లేటి బసవయ్య (70) గురు వారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు- కూలీ సంఘం, పిడిఎస్ యూ నాయకులుసంతాపాన్ని తెలియ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సిద్ధా మాట్లాడుతూ బసవయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని కాకినాడ జిల్లా, కరప మండలం, గొర్రెపూడి ఆయన స్వగ్రామం అని వివరించారు. దళిత కుటుంబానికి చెందిన ఆయన సుదీర్ఘకాలం దళిత ఉద్యమాల్లోనూ, విప్ల ఉద్యమాలలోనూ పనిచేశారు. 2014 నుండి న్యూ డెమోక్రసీ పార్టీలోను, అఖిల భారత రైతు-కూలీ సంఘం లోను పనిచేస్తున్నారు. తాళ్ళరేవు, కరప మండలాల్లో భూమిలేని నిరుపేదలకు సాల్ట్ భూములు పంపిణీ చేయాలని పోరాటాన్ని సాగించారని. గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలోని సీలింగ్ భూముల కోసం సాగిన పోరాటంలోను, ఏజెన్సీలో ఆదివాసి భూ పోరాటాలలోను ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. జిల్లాలో కార్మిక హక్కుల కోసం సాగిన పోరాటాలలో ఆయన క్రియసీలకంగా పాల్గొన్నారు. గ్యాస్ డెలివరీ కార్మికుల అక్రమ తొలగింపు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాలు సాగించిన ప్రజా ఉద్యమాలలో ఆయన పాత్ర గణనీయమైనది. ఆయన, పీడిత, తాడిత వర్గాల విముక్తి కోసం విప్లవోద్యమంలో తన వంతు కషి సాగించారు. సంతాపం తెలిపిన వారిలోఎం దుర్గాప్రసాద్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి,పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధార్థి సూరిబాబు ఉన్నారు.

బసవయ్య మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కాకినాడ

అఖిల భారత రైతు, కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు పల్లేటి బసవయ్య మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ బసవయ్య సుదీర్ఘకాలం దళిత ఉద్యమాలలో పనిచేశారని, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని రాజశేఖర్ నివాళులు అర్పించారు.

యానాం వార్తలు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - యానాం

గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎంఎల్ఏసి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ 2011 నుండి విద్యా శాఖలో పనిచేస్తున్న సుమారు 20 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలని కోరారు. దానికి హోం మంత్రి సమాధానం ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా జాయిన్ అయిన వారిని తొలగించమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా ఎందుకు ఇప్పటి వరకు తొలగించలేదని ప్రశ్నించారు. దానికి ఎంఎల్ఏ అశోక్ ప్రస్తుత విద్యాశాఖ అధికారిని దీనికి సంబంధించి వివరణ కోరగా మాజీ మంత్రి ఒత్తిడితోనే వారిని విధుల్లో కొనసాగించాల్సి వచ్చిందని తెలిపారన్నారు. వారు చేసిన తప్పులకు ఉద్యోగులను బలి చేయొద్దని, గత కొన్ని ఏళ్లగా విద్యే జీవనోపాధిగా చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని, తక్షణమే జీతాలు చెల్లించాలని కోరారు. హోం మంత్రి నమ్మశివాయ అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



గవర్నర్‌ను సత్కరిస్తున్న స్పీకర్ సెల్వం, ఎంఎల్ఎ అశోక్

బడ్జెట్ ఆమోదంపై హర్షం

పుదుచ్చేరి 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం బడ్జెట్ ను ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్పీకర్ ఎంబాలం ఆర్ సెల్వంతో కలిసి స్థానిక యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదు చ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ సై సౌందరరాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు.

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

యానాం నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు.స్థానిక చింతా వారి వీధి,కొత్తపేట, ధరియాలతిప్ప,గణపతి నగర్,s ామిశెట్టి వారి వీధి, పిల్లరాయ వీధి,కనకాల పేటలో గల రామా లయాలలో కన్నుల పండువగా కళ్యాణం జరి పారు. ఆయా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలను తిలకించేం దుకు ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చారు. అనంతరం నిర్వహించిన అన్న దానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు పలు ఆలయాలను దర్శించుకున్నారు.



భక్తులతో చింతా వారి వీధి రామాలయం

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని స్థానిక ఎస్ఆర్కే ఆర్ట్స్ కళాశాల నందు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్ఎఒ ముని స్వామి పాల్గొని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కష్ణ సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ను ఒకటి, రెండుగా విభజించి ఏడు రోజులపాటు యానాం నియోజకవర్గంలో తమ వాలంటీర్లతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు యూనిట్లకు సంబంధించి ఇద్దరు ప్రోగ్రామ్ ఆఫీసర్లు చెల్లి నరేష్, సిదిరెడ్డి శ్రీనివాస్‌లు ఉంటారన్నారు. అనంతరం మహిళలపై గృహహింస అన్న అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



సిఎం, గవర్నర్‌లను కలిసిన కేంద్ర ప్రతినిధి బృందం

ఆర్ఆర్‌యు ప్రాంతీయ క్యాంపస్ ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం (ఆర్ఆర్‌యు) ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో ప్రాంతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి వివిధ భద్రతా దళాలకు జూన్ 1 నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఆర్‌యు ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు పుదుచ్చేరి క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ నందకుమార్ పర్యవేక్షణలో జాతీయ సెక్యూరిటీ, పోలీస్ సిబ్బంది, సెంట్రల్ పోలీస్ సంస్థల దళాలకు అంతర్జాతీయ స్థాయిలో వృత్తి నైపుణ్యాలు మెరుగు పరచడానికి శిక్షణా తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. పుదుచ్చేరిలోని ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్లో మౌలిక సదుపాయాలతో ఆర్ఆర్‌యు క్యాంపస్ సిద్ధంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా క్యాంపస్‌లు ఏర్పాటు చేసి యువతకు దేశ భద్రత, పోలీసులు సుదీర్ఘ కాలం పాటు సేవ చేసేం దుకు సిద్ధం చేయాలని ప్రధాని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్‌యు ప్రతినిధులు గవర్నర్ తమిళసై, సీఎం రంగస్వామి,హోం మంత్రి నమశ్శివాయం లను కలిసి వివరించారు.



మునిస్వామికి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

అసిస్టెంట్ పోస్ట్ ప్రమోషన్ ద్వారానే ఇవ్వాలి

యానాంలో మినిస్ట్రీరియల్ క్యాడర్ అసిస్టెంట్ పోస్టుకు సంబంధించి యుడిసి లకు ప్రమోషన్ పద్ధతిలోనే నియామకం జరగాలని యానాం మినిస్ట్రియల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు ఆర్ ఏ ఓ మునిస్వామిని గురువారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.లిమిటెడ్ డిపార్ట్మెంటల్ కాంపిటేటివ్ ఎగ్జామి నేషన్ పద్ధతిని ఆపాలని వారు పేర్కొన్నారు. సీనియారిటీ కి సంబంధించిన సమస్యలు తలెత్తుతాయని అందుచేత ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బేతాళం కుమార్, ఉపాధ్యక్షుడు రెయ్యా శ్రీనివాసు,సత్య మురళీధర్, షాభాష్, అద్దంకి మల్లికార్జునరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఆర్ఏఓ మునుస్వామి

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాటక రంగాన్ని ప్రజలు ఆదరించడంతోపాటు ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలని నాటక కళాకారుడు ఏ. దక్షిణామూర్తి పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం నిర్వహించారు. కళాకారుడు కె. పుల్లారావు మాట్లాడుతూ నేడు నాటక రంగం ఆధునికతను సంతరించుకుంటూ సామాజిక, రాజకీయ సమస్యలను సార్వజనీనకంగా రచిస్తూ సమగ్రంగా చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నాటక రంగ కళాకారులు ఏ. దక్షిణామూర్తి, సిహెచ్. కృష్ణవేణి, కె.పుల్లారావు, పి. సిహెచ్. సత్యనారాయణ, వై. వాసు తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.శ్రీ నగేష్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, వై.కష్ణ, అడబాల సత్యనారాయణ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు సన్మానం

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ సమాజంలోని వివిధ అనారోగ్యాలు, వ్యాధులను నివారించడానికి గాను చికిత్స చేయడంలో 365 రోజులు వైద్యుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ గౌరీ శేఖర్, డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్, గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు, ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్, రాజా, రేలంగి బాపిరాజు ,రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులకు సన్మానం

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ లో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో అడబాల దత్త ధీరజ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ మానవీయ బంధాలను పటిష్టం చేసే పుట్టినరోజును ఒక వేడుకగా పేద కుటుంబానికి చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం హర్షనీయమ న్నారు. ప్రతి ఏటా వచ్చే పుట్టినరోజును ప్రధాన పండుగగా భావించి ఏదైనా సేవా కార్యక్రమం చేయడం వలన దానికి సార్ధకత చేకూరుతుందని అన్నారు. పుట్టినరోజును ఆడంబరంగా కాకుండా నిరాడంబరంగా చేసుకు నే మార్పు యువతలో రావడం అభినందినీయమని ఈ సందర్భంగా దత్త ధీరజును పట్నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి భ మిడి శివశంకర్ సత్యనారాయణ మూర్తి ,అడబాల రత్న ప్రసాద్, పరస సత్యనారాయణ, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, రేలంగి బాపరాజు, రాఘవరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

నవరత్నాల పాలనలో నవ మోసాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎన్నికలకు ముందు నవరత్నాలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నవ మోసాలు ప్రభుత్వంగా మారిందని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మండిపడ్డారు. 'ఇంటింటికి మీ అనంతలక్ష్మి' 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాల్లో భాగంగా రూరల్ మండల పరిధిలోని ఎపిఎస్పి బాపన్న దొర కాలనీలో గురువారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తితో కల్సి ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కింతాడ శేఖర్ కాళ్ళ శ్రీను ముమ్మిడి కష్ణ చాట్రాతి సాయిబాబా గుబ్బల సత్తిబాబు పడమటి వీరబాబు బొజ్జ భవానిసాంబశివరావు పలివెల గాయత్రి పిల్లి విజయ్ గోపాల్ కోడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలోపాల్గొన్న మాజీఎంఎల్ఏ తదితరులు